# అభివృద్ధి బాటలో అల్వాలపురం

● కోటి రూపాయలతో అభివృద్ధి పనులు ● నూతన పంచాయతీ ఏర్పాటుతో తీరిన కష్టాలు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 30 : కోదాడ మండలం తమ్మరబండపాలెం ఆవాస గ్రామమైన అల్వాలపురం రోడ్లు గతంలో బురదమయంగా, రోడ్ల పక్కన పెంటదిబ్బలు, గ్రామం చుట్టూ పిచ్చి మొక్కలతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన పంచాయతీల ఏర్పాటులో భాగంగా అల్వాలపురం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడింది. అనంతరం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామ రూపురేఖలు మారాయి. గ్రామం యావత్



రోడ్డుకు ఇరువైపులా పచ్చని చెట్లు

సీసీ రోడ్లు, వైకుంఠధామం, ఇండ్లలోని చెత్తను సేకరించేందుకు ట్రాక్టర్, డంపింగ్ యార్డు, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, నూతన పంచాయతీ భవనం, కోదాడ పట్టణ ప్రధాన రహదారి నుండి కిలోమీటరు దూరంలో గల గ్రామం వరకు రోడ్లకు ఇరువైపులా హరితహారం మొక్కలతో పచ్చని చెట్లు స్వాగతం పలుకుతున్నాయి.

### గ్రామంలో చేపట్టిన పనులు

- రూ.20లక్షలతో నూతన పంచాయతీ భవనం
- రూ.21.32లక్షలతో సీసీ రోడ్లు
- రూ.14.60లక్షలతో వైకుంఠధామం
- రూ.3.86లక్షలతో డ్రైనేజీలు
- రూ.5లక్షలతో వాటర్ పైపులైన్ నిర్మాణం
- రూ.31వేలతో తడి, పొడి చెత్తబుట్టల పంపిణీ
- రూ.8.60లక్షలతో నూతన ట్రాక్టర్ కొనుగోలు
- రూ.2.50లక్షలతో సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణం
- రూ.లక్షతో బల్బుల ఏర్పాటు
- 4.61లక్షలతో పల్లె ప్రకృతి వనం
- కల్యాణలక్ష్మి రూ.11.31లక్షలు
- 34 మందికి కేసీఆర్ కిట్లు



గ్రామ పంచాయతీ భవనం

### ఎమ్మెల్యే సహకారంతో గ్రామం అభివృద్ధి



నూతన పంచాయతీగా గుర్తింపు పొందిన అల్వాలపురం గ్రామాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహాయ, సహకారాలతో నూతన భవన నిర్మాణంతో పాటు, అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశాం. గతంలో గ్రామం పిచ్చిమొక్కలు, పెంట దిబ్బలతో ఉండేది. ప్రస్తుతం ప్రభుత్వ సహకారంతో అభివృద్ధితో పాటు, అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తున్నాం.

– మీసాల శోభారాణి, సర్పంచ్



మోతె : బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

## సీఎం కేసీఆర్ పాలనలో తండాల రోడ్లకు మహర్దశ

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె, సెప్టెంబర్ 30 : సీఎం కేసీఆర్ పాలనలో గిరిజన తండాల రోడ్లకు మహర్దశ కలుగుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. రూ.2.10కోట్లతో చేపడుతున్న మండలంలోని నర్సింహాపురం టు రంగాపురానికి బీటీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికీ బీటీ రోడ్లు వేసినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు, ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మాజీ జడ్పీటీసీ శీలం ఉమ, ఏలూరు వెంకటేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ ముప్పాని శ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పల్స్ మల్సూర్, బానోతు దేవ్లా నాయక్, దారమళ్ల వెంకన్న పాల్గొన్నారు.

### సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

చిలుకూరు : సహకార సం ఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని బేతవోలు పీఏసీఎస్ పరిధిలోని ఆచార్యులగూడెంలో నిర్మించిన గోదామును శనివారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, బేతవోలు పీఏసీఎస్ చైర్మన్ బాషం సైదులు, వైస్ చైర్మన్ జానకిరామాచారి, తాళ్లూరి శ్రీను, వట్టికూటి నాగయ్య పాల్గొన్నారు.

### రామాపురం గ్రామాభివృద్ధిలో సర్వయ్య సేవలు మరువలేనివి

చిలుకూరు : మండలంలోని రామాపురం గ్రామాభివద్ధిలో మాజీ సర్పంచ్ గన్నా సర్వయ్య సేవలు మరువలేనివని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం ఆయన రామాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ గన్నా సర్వయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామాభివృద్ధిలో తనకంటూ ప్రత్యేకత చాటుకున్నారని తెలిపారు. ఆయన మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. సర్వయ్య పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గన్నా పద్మావతి, పార్టీ మండలాధ్యక్షుడు కొండా సైదయ్య, నాయకులు గన్నా చంద్రశేఖర్, మండవ వెంకటేశ్వర్లు, గన్నా అశోక్, పాయిలీ రమేశ్, వెంకన్న పాల్గొన్నారు.

## బొల్లం మల్లయ్యయాదవ్ గెలువాలని రాజస్థాన్ దర్గాలో ప్రార్థనలు

కోదాడ టౌన్, సెప్టెంబర్ 30 : ఎమ్మెల్యేగా బొల్లం మల్లయ్యయాదవ్ రెండోసారి భారీ మెజార్టీతో గెలవాలని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీరా దర్గా వద్ద శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాజా గరీబ్ నవాబ్ ఆశీస్సులతో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కోదాడ గ్రంథాలయ చైర్మన్ రహీం, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు నిజాం, కోఆప్షన్ సభ్యులు సాధిక్, ఇమ్రాన్‌ఖాన్, మునీర్, రషీద్ పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫీలో ప్రతి ఒక్కరూ రాణించాలి

● ఫొటోగ్రఫీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లాలు



ఫొటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫొటోగ్రఫీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూకుంట్ల లాలు

కోదాడ టౌన్, సెప్టెంబర్ 30 : ఫొటోగ్రఫీలో ప్రతి ఒక్కరు రాణించాలని ఫొటోగ్రఫీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూకుంట్ల లాలు అన్నారు. పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఫొటోగ్రఫీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో పెరుగుతున్న టెక్నాలజీతో పోటీ పడుతూ ఫొటోగ్రాఫర్లు కొత్తదనం నేర్చుకోవాలని సూచించారు. ఫొటోగ్రఫీలో రోజురోజుకూ కొత్తదనాన్ని నేర్చుకోవాలనే ఉద్దేశంతో ఫొటో ఎక్స్పో లాంటి ఎగ్జిబిషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అక్టోబర్ 6నుంచి 8వరకు హైదరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఫొటో ఎగ్జిబిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, మండల అధ్యక్షుడు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, అమర్నాథ్, శ్రీను, కోటేశ్వర్‌రావు, వర్మ, హమీద్, రమేశ్, కృష్ణమూర్తి, న్యూ జెమినీ, ఉపేందర్, మదార్, సైదా, వేణు పాల్గొన్నారు.

### వైద్యం వికటించి మహిళ మృతి!

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 30 : వైద్యం వికటించి మహిళ శుక్రవారం రాత్రి మృతిచెందిన సంఘటన హుజూర్‌నగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణానికి చెందిన దేనమకొండ పద్మ వారం రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆర్ఎంపీ దగ్గర చికిత్స చేయించుకుంటూ ఉండగా ఎక్కువ డోసు మందులు ఇవ్వడంతో పిట్స్ వచ్చాయి. దీంతో ఆమెను ఖమ్మంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందింది. మృతురాలి కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరికృష్ణ తెలిపారు.

### విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

చింతలపాలెం, సెప్టెంబర్ 30 : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జువారి పరిశ్రమ ప్లాంట్ హెడ్ జి.గోపాలకృష్ణమూర్తి కోరారు. మండలంలోని దొండపాడు ఉన్నత పాఠశాలలో 160మంది విద్యార్థులకు, అదేవిధంగా గాంధీనగర్ తండా ప్రాథమిక పాఠశాలలో, తానా బజార్ ప్రాథమిక పాఠశాలలో, దొండపాడు ఎస్సీ కాలనీ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్లాంట్ హెచ్ఆర్ హెడ్ పద్మాసింగ్ పాటిల్, సీనియర మేనేజర్ కరణం ఉగేంద్ర పిళ్లై, సర్పంచ్ అరుణ, ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాసీం, రామకృష్ణారెడ్డి, నాగేశ్వర్‌రావు, సైదులు, నర్సయ్య, మన్మధరావు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

● రూ.1200 కోట్లతో పట్టణాభివృద్ధి
● నల్లగొండ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి

నీలగిరి, సెప్టెంబర్ 30 : ఈనెల 2న నల్లగొండలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను రాజకీయాలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు 1200 కోట్ల రూపాలయతో నల్లగొండ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, మెడికల్ కళాశాల, ఐటీ హబ్, పార్కులు, జంక్షన్ల అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. ఇవే కాకుండా వార్డుల అభివృద్ధికి మరో రూ.87కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రూ.8కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రూ.90కోట్లతో కళాభారతి, రూ.139కోట్లతో ఉదయసముద్రం ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ.216కోట్లతో దేవరకొండ రోడ్డులో తాగునీటి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. నల్లగొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి ప్రజలకు అండగా నిలబడాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేవీ రమణాచారి, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, బండారు ప్రసాద్, కొండూరు సత్యనారాయణ, బోయినపల్లి శ్రీనివాస్, సమీ, ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**వర్కర్స్ కావలెను**
శ్రీరాజరాజేశ్వరి ఆటోమొబైల్స్, సూర్యాపేట నందు పనిచేయుటకు (స్త్రీ మరియు పురుషులు) కావలెను. సంప్రదించగలరు. సెల్: 9848432971, 8519832971.
NLG-323421

**WANTED REPORTERS**
★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373
NT-318380-All

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

**PLOT FOR SALE**
★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

**WANTED**
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310339-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059